క్లుప్తంగా

వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలి

మరికల్: దశాబ్దాల నుంచి వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని ఎన్నో ఉద్యమాలు చేసిన తమగోడు ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆ సంఘం మండల అధ్యక్షుడు నర్సింహులు, నాయకులు చంద్రప్ప, రాములు, శ్రీనివాసులు గురువారం సంయుక్త ప్రకటనలో అన్నారు. పక్కనే ఉన్న కర్ణాటక రాష్ట్రంలో వాల్మీకులను ఎస్టీ జాబితాలో ఉంటే తెలంగాణలో ఎందుకు చేర్చడం లేదని ప్రశ్నించారు. వాల్మీకులకు న్యాయం చేసే పార్టీకి మా మద్దతు ఉంటుందన్నారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



నర్వ: ఈ నెల 7న అలంపూర్ నుంచి హైదరాబాద్ వరకు మందకృష్ణ మాదిగ చేపట్టనున్న పాదయాత్రను విజయవంతం చేయాలని ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు గుడిసె వెంకటయ్య అన్నారు. గురువారం అంబేడ్కర్ చౌరస్తాలో పాదయాత్ర వాల్‌పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. వర్గీకరణకోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్య దోరణికి నిరసనగా ఈ పాదయాత్రను చేపట్టనున్నారన్నారు. కార్యక్రమంలో ఎంఎస్పీ, ఎమ్మార్పీఎస్ నాయకులు రాజు, విశాల్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఊట్కూరు: స్థానిక ఆంజనేయస్వామి ఆలయం వద్ద ఎంఎస్పీ ఆధ్వర్యంలో వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. పొర్ల హన్మంతు మాట్లాడుతూ.. ఈ నెల 7న అలంపూర్ నుంచి హైదరాబాద్ వరకు మందకృష్ణ మాదిగ పాదయాత్ర చేపట్టనున్నారని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు గోపాల్, మారుతి, ఆంజనేయులు, కృష్ణయ్య, రాజు పాల్గొన్నారు.

గ్యారంటీ పథకాలతో విజయం సాధిస్తాం

మరికల్: కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పొందుపర్చిన ఆరు గ్యారంటీ పథకాలతో విజయం సాధించడం ఖాయమని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వీరన్న, నాయకులు రామకృష్ణ, హరీష్ అన్నారు. గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ.. అధికార పార్టీ బీఆర్ఎస్ కాంగ్రెస్ మేనిఫెస్టోకు భయపడి త్వరలో మహిళలకు శుభవార్త చెబుతామని మంత్రి కేటీఆర్ చేప్పడం హస్యస్పందంగా ఉందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రస్తుతం ప్రజలు నమ్మే పరిస్థితులో లేరని, తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్‌ను గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. సమావేశంలో కృష్ణయ్య, శేఖర్, మొగులప్ప, ఆంజనేయులు, సత్యన్న తదితరులు ఉన్నారు.

ఏబీవీపీ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

నారాయణపేట రూరల్: పట్టణంలోని శ్రీ సత్య నారాయణస్వామి చౌరస్తాలో గురువారం ఏబీవీపీ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ నరేష్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యారంగం, నిరుద్యోగులపై మొదటి నుంచి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. గ్రూప్–1 ప్రిలిమ్స్ రెండోసారి రద్దు కావడం ప్రభుత్వానికి సిగ్గుచేటని విమర్శించారు. టీఎస్‌పీఎస్సీ చైర్మన్, సెక్రెటరీలను తొలగించి పారదర్శకంగా, పకడ్బందీగా పరీక్షలను నిర్వహించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గసభ్యులు లక్ష్మణ్, ఇంతియాజ్, నగర కార్యదర్శి చరణ్‌రెడ్డి, ఎస్ఎఫ్‌డీ జిల్లా కన్వీనర్ వెంకటరమణ, శంకర్, సోనాల్ తదితరులు పాల్గొన్నారు.

బీజేవైఎం నాయకుడిపై దాడికి నిరసనగా ధర్నా

కోస్గి: మంత్రి హరీష్‌రావు పర్యటన నేపథ్యంలో కోస్గిలో ఉన్న సమస్యలను ప్రదర్శిస్తూ నిలబడిన బీజేవైఎం యువకుడిని కొందరు బీఆర్ఎస్ కార్యకర్తలు దాడిచేసి కొట్టడంతో పోలీసులు సదరు యువకుడికి రక్షణ కల్పించారు. బీజేవైఎం యువకుడిపై దాడిని నిరసిస్తూ గురువారం బీజేపీ ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో చేపట్టారు. ఈమేరకు.. స్థానిక శివాజీచౌరస్తాలో పాలమూర్–తాండూర్ ప్రధాన రోడ్డుపై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న యువకుడిపై దాడి చేసిన బీఆర్ఎస్ కార్యకర్తలపై కేసునమోదు చేసి అరెస్టుచేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో శ్రీకాంత్, బంటు రమేష్, పున్నం చంద్‌లాహోటీ, మదన్, బద్రీనాథ్, పద్మ, బందెప్ప, రాము, నరేష్ పాల్గొన్నారు.

నీతి అయోగ్ చింతన్ శిబిరం



నర్వ: నీతి అయోగ్ కార్యక్రమంలో భాగంగా గురువారం ఉందేకోడ్‌లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో చింతన్ శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో చిన్నారులకు అక్షరాభ్యాసం, మహిళలకు సీమంతాలు, పోషణ్‌మాసం చేపట్టారు. కిశోర్‌బాలికలకు గర్భిణులకు, బాలింతలకు పౌష్టికాహారం పంపిణీచేసి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సీడీపీఓ సరోజిని, సూపర్‌వైజర్ అరుణ, సర్పంచ్ నెల్లురి పావని, ఎంపీటీసీ నీరజ్ తదితరులు పాల్గొన్నారు.

అన్నివర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

● ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి



నర్వలో సర్పంచ్‌లకు స్పోర్ట్స్ కిట్‌లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

నర్వ: అన్నివర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. గురువారం సాయంత్రం మండలంలోని నిర్వహించిన కేసీఆర్ స్పోర్ట్స్ కిట్ల, అసరా పింఛన్, బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల సర్పంచ్‌లకు స్పోర్ట్స్ కిట్స్‌ను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ జయరాములుశెట్టి, వైస్ ఎంపీపీ వీణావతి, ఇన్‌చార్జి ఎంపీడీఓ సుదర్శన్, ఏపీఎం చంద్రశేఖర్, రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ మండ్ల చిన్నయ్య, కిరణ్‌ప్రకాష్‌రెడ్డి, దండు అయ్యప్ప, పెద్దింటి సంధ్య, అరవింద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కృష్ణా: మండల కేంద్రంలోని 13 పంచాయతీలకు అవసరమయ్యే చీరలు, స్పోర్ట్స్ కిట్స్‌లను ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి ఆయా గ్రామాల సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులకు పంపిణీ చేశారు. అనంతరం లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మీ చెక్కులు, బతుకమ్మ చీరలను అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లోని యువతీ యువకులు, విద్యార్థులు ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆటలు ఆడేందుకు ప్రతి గ్రామంలో క్రీడా మైదానాలను ఏర్పాటు చేసినట్లు గుర్తుచేశారు. కార్యక్రమంలో ఎంపీపీ పూర్ణిమ వెంకట్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు అంజనమ్మపాటీల్, ఎంపీడీఓ యశోద, పీడీ వెంకటేష్, విజప్పగౌడ, సర్పంచ్‌లు శివప్ప, అంజప్పగౌడ, దేవేంద్రప్ప, నాయకులు శివరాజ్‌పాటీల్, మోనేష్, మహాదేవ్, తిప్పయ్య పాల్గొన్నారు.

మాగనూర్: దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా క్రీడా ప్రాంగణాలను తెలంగాణ రాష్ట్రంలో 25 వేల గ్రామాల్లో ఏర్పాటుచేసి, కేసీఆర్ స్పోర్ట్స్ కిట్లు పంపిణీ చేస్తున్నామని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. గురువారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన కేసీఆర్ స్పోర్ట్స్ కిట్ల, అసరా పింఛన్, బతుకమ్మ చీరల పంపిణీకి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు సామగ్రి , అసరా పింఛన్, బతుకమ్మ చీరల చేసి పంపిణీ చేసి మాట్లాడారు. క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసి తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్యామలమ్మ, జెడ్పీటీసీ వెంకటయ్య, సింగిల్‌విండో చైర్మన్ వెంకట్‌రెడ్డి, వైస్ఎంపీపీ తిప్పయ్య, ఎంపీడీవో శశికళ, ఏపీఎం వనిత, ఎంపీఓ జైపాల్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మధుసూదన్‌రెడ్డి, శ్రీనివాసులు, పల్లిమారెప్ప, మల్‌రెడ్డి, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

ఊట్కూరు: క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని మహిళలకు కుట్టు మిషన్‌లు పంపిణీ చేశారు. ఊట్కూరు, చిన్నపొర్ల గ్రామాల్లో సీసీరోడ్లకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో క్రీడాకారులను ప్రోత్సాహించేందుకు ప్రభుత్వం క్రీడాసామాగ్రిని అందజేస్తుందన్నారు. మైనార్టీ మహిళలకు స్వయం ఉపాధికోసం కుట్టుమిషన్‌లను పంపిణీ చేశామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ ఎల్కోటి లక్ష్మి, జెడ్పీటీసీ అరవింద్‌కుమార్, వైస్ ఎంపీపీ ఎల్లగౌడ్, నాయకులు సుధాకర్‌రెడ్డి, అరవింద్‌కుమార్, సూర్యప్రకాష్‌రెడ్డి, రవిప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

‘దళితబంధు’పై అవగాహన



దళితబంధుపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

ధన్వాడ: దళిత బంధులో లబ్ధిదారులు రవాణ సౌకర్యలు కాకుండా ఇతర యూనిట్లను పెట్టుకోవాలని ఎస్సీ కార్పొరేషన్ ఈడీ హరినాథ్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని దళిత బంధుపై అవగాహన నిర్వహించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. దళితబంధులో చాలావరకు కార్లు, ట్రాక్టర్లు వంటి వాహనాలను పెట్టుకుంటున్నారని, అందరూ ఇదే తీసుకుంటే ఉపాధి ఎక్కడినుంచి వస్తుందన్నారు. అందుకే ఇతర యూనిట్లపై దృష్టిపెట్టాలని సూచించారు. నర్సరీలు, కూరగాయల తోట, పట్టుపురుగుల పెంపకం, పండ్ల తోటలు, రైతులకు ఉపయోగపడే వాహనాలు తీసుకోవాలని వాటితో ఉపాధిదొరికి ఎక్కువశాతం లాభంపొందే అవకాశం ఉందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అసిస్టెంట్ లేబర్ అధికారి రాజ్‌కుమార్, ఉద్యానవనశాఖ జిల్లా అధికారి సాయిబాబా, ఎంపీడీ విజయలక్ష్మి, ఎంపీఓ వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

మరికల్: మండల కేంద్రంలోని రైతువేదిక వద్ద శుక్రవారం దళితబంధు పథకంపై లబ్ధిదారులకు అవగాహన నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ శ్రీనివాసులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సుకు అన్ని గ్రామాల్లో దళితబంధుకు ఎంపికైన లబ్ధిదారులు 10గంటలలోపు రైతువేదిక వద్దకు రావాలని సూచించారు.

ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న సంఘం ప్రతినిధులు

కోస్గి: పట్టణంలో శుక్రవారం నిర్వహించనున్న ముదిరాజ్ ఆత్మగౌరవ మహాసభను అధిక సంఖ్యలో ముదిరాజ్‌లు హాజరై విజయవంతం చేయాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు తుడుం శ్రీనివాస్ సూచించారు. ఈ మేరకు గురువారం స్థానిక బాలాజీ ఫంక్షన్ హాల్‌లో సమావేశం ఏర్పాటుచేసి మాట్లాడారు.. జనాభాలో అధికశాతం ముదిరాజ్‌లు ఉన్నప్పటికీ ఆశించినస్థాయిలో రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాల్లో అభివృద్ధి సాధించలేకపోతున్నామన్నారు. సంఘటితమై పోరాటం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పట్టణంలోని రామాలయం చౌరస్తానుంచి ప్రారంభమయ్యే ర్యాలీకి అధికసంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు వేణుగోపాల్, నాయకులు బంటు రమేష్, వేణు, రంగప్ప, అనంతయ్య, విజయ్‌కుమార్, శ్రీకాంత్, చిన్ని కృష్ణ, రాము, వెంకట్‌రాములు, శ్రీశైలం, రమేష్ పాల్గొన్నారు.

వాహనాలకు నంబర్ ప్లేట్ తప్పనిసరి



వాహనదారులతో మాట్లాడుతున్న కానిస్టేబుల్

నారాయణపేట రూరల్: ప్రతి వాహనానికి నెంబర్ ప్లేట్ తప్పనిసరిగా ఉండాలని ట్రాఫిక్ కానిస్టేబుల్ తిరుపతి అన్నారు. గురువారం పట్టణంలోని వీరసావర్కార్ చౌరస్తాలో అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నెంబర్‌ప్లేట్ లేకపోతే సదరు వాహనాలను క్రైమ్ చేయడానికి వాడుతున్నారని గుర్తించాల్సి వస్తుందన్నారు. నిబంధనల ప్రకారమే నెంబర్‌ప్లేట్ ఏర్పాటుచేయాలని, ఇష్టారీతిగా ఉండొద్దని సూచించారు. వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వడం చట్టరీత్యా నేరమని అందుకు వాహన యజమానులు, పిల్లల తల్లిదండ్రులు శిక్షార్హులన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేస్తామన్నారు. కార్యక్రమంలో దేవేందర్, మధు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక



కోస్గి: మండల పరిధిలోని సర్జఖాన్‌పేట జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు వైష్ణవి, మమత రాష్ట్ర స్థాయి యోగా పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 4న ఉమ్మడి పాలమూరు జిల్లాస్థాయిలో జరిగిన యోగా పోటీల్లో పాఠశాల విద్యార్థులు ప్రతిభచూపి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ మేరకు గురువారం ఎంపికైన విద్యార్థులను పాఠశాలలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు అభినందించారు. కార్యక్రమంలో హెచ్ఎం కృష్ణమూర్తి, పీఈటీ నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

మండల ఎస్ఐగా సురేష్‌గౌడ్



మద్దూరు: మండల ఎస్ఐగా సి. సురేష్‌గౌడ్ గురువారం బాధ్యతలు తీసుకున్నారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్ఐ శీనయ్య ఎస్పీకార్యాలయంలో వీఆర్‌కు బదిలీపై వెళ్లారు. ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న సురేష్‌గౌడ్ బదిలీపై ఇక్కడికి వచ్చారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ ఫిర్యాదుదారులకు సమన్వయం అందిస్తూ, శాంతిభద్రతలు పరిరక్షించడానికి కృషిచేస్తానని నూతన ఎస్ఐ తెలిపారు.

సౌత్‌జోన్ అథ్లెటిక్స్‌కు ‘పేట’ క్రీడాకారుడు

నారాయణపేట రూరల్: సౌత్‌జోన్ జూనియర్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌కు పేట క్రీడాకారుడు ఎంపికైనట్లు అథ్లెటిక్స్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రమణ, కోశాధికారి అంబరీష్ తెలిపారు. పట్టణానికి చెందిన జనార్థన్ హై జంప్ అండర్ 20 విభాగంలో ఈ నెల15 నుంచి 17 వరకు వరంగల్ జవహర్‌లాల్ స్టేడియంలో జరిగే పోటీలకు హాజరవుతున్నట్లు తెలిపారు.

ఉద్యోగులకు పీఆర్సీ ప్రకటనపై హర్షం

నారాయణపేట: ప్రభుత్వ ఉద్యోగులకు సీఎం రెండో పీఆర్సీ కమిటీని ప్రకటించడంపై జిల్లా మున్సిపల్ ఉద్యోగుల సంఘం జిల్లా శాఖ అధ్యక్షుడు మహ్మద్ అజీమ్, ప్రధాన కార్యదర్శి యూసుఫ్ గురువారం ఒక సంయుక్త ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. అలాగే గతంలో ఇవ్వాల్సిన మూడు డీఏలను మంజూరు చేస్తూ ఐఆర్‌ను మరికొంత పెంచడం ద్వారా ఉద్యోగులకు మేలు చేసిన వారవుతారని ఆకాంక్షించారు. సంఘం నాయకులు తిరుమలేశ్, ఎస్.శంకర్, శ్రీనివాస్‌జీ ఉన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించాలి



ప్రార్థనలో పాల్గొన్న నోడల్ అధికారి వెంకటయ్య

మాగనూర్: విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించి విద్యాభివృద్ధికి కృషిచేయాలని మండల నోడల్ అధికారి వెంకటయ్య ఉపాధ్యాయులకు సూచించారు. గురువారం ఉదయం ఆయన మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలను ప్రార్థన సమయానికి చేరుకుని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం తరగతిగదులను పరిశీలించి, ఉపాధ్యాయుల బోధన తీరును పరిశీలించారు. విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి పాఠ్యాంశాలపై ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. విద్యార్థులచే పాఠ్య పఠనం చేయించారు. చదవడం, రాయడం విద్యార్థులకు నేర్పించాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్ఎం శివరాజ్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీఓకు బీడీ కార్మికుల వినతి



ఎంపీడీఓకు వినతిపత్రం అందజేస్తున్న కార్మికులు

ధన్వాడ: బీడీ కార్మికులు పెన్షన్లకోసం దరఖాస్తు చేసుకున్న నేటికీ పెన్షన్లు మంజూరు కాలేదని గురువారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈ మేరకు.. సంఘం నాయకులు వెంకటేష్ మాట్లాడుతూ.. బీడీ కార్మికులకు రూ.4016 పెన్షన్‌ను అందించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎంపీడీఓ విజయలక్ష్మికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బీడీ కార్మికులు రాధా, శాంతమ్మ, హుస్సేన్, ముంతాజ్ బేగం, లక్ష్మి, అరుణ, శారదమ్మ, నాగమ్మ, లక్ష్మమ్మ పాల్గొన్నారు.

మహిళలకు బతుకమ్మ చీరల పంపిణీ



చీరలను పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్



కోస్గిలో..

నారాయణపేట: మున్సిపాలిటీలోని 24వార్డులలో బతుకమ్మ చీరల పంపిణీ గురువారం ప్రారంభమైంది. ఒకటోవార్డు, 14వ వార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ గందె అనసూయ, మార్కెట్ చైర్‌పర్సన్ జ్యోతి, మున్సిపల్ కమిషనర్ సునీత చేతుల మీదుగా మహిళలకు చీరలను పంపిణీ చేశారు. మిగతా వార్డులలో వార్డు కౌన్సిలర్లు బతుకమ్మ చీరలను మహిళలకు పంపిణీ చేశారు.

కోస్గి: ప్రభుత్వం ఆడపడుచుల కోసం పండుగ కానుకగా ఉచితంగా బతుకమ్మ చీరలు అందజేస్తుందని మున్సిపల్ చైర్‌పర్సన్ మ్యాకల శిరీష అన్నారు. ఈ మేరకు గురువారం మున్సిపాలిటీ కార్యాలయంలో ఆయా వార్డుల కౌన్సిలర్ల సమక్షంలో మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ మహిళల కోసం కేసీఆర్ ప్రభుత్వం అమలు చేస్తున్నసంక్షేమ పథకాలను వివరించారు. ఇదే క్రమంలో ప్రభుత్వం అందించిన ఉచిత క్రీడా సామాగ్రి కిట్లను పలు కాలనీలకు చెందిన క్రీడాకారులకు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శశిధర్, కౌన్సిలర్లు మాస్టర్ శ్రీను, బాలేష్, మ్యాకల రాజేష్, మేనేజర్ శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

చెవిలో పువ్వులతో నిరసన



నారాయణపేటలో చెవిలో పూలు పెట్టుకుని నిరసన వ్యక్తం చేస్తున్న కార్మికులు

నారాయణపేట: జిల్లా కేంద్రంలోని డీఈఓ కార్యాలయం ఎదుట మధ్యాహ్న భోజన కార్మికులు గురువారం నిర్వహించిన సమ్మెలో చెవిలో పువ్వులు పెట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ.. పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని, మధ్యాహ భోజన పథకాన్ని స్వచ్ఛంద సంస్థలకు అప్పజెప్పొదంటూ డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. కార్మిక సంఘం నాయకులు వెంకటయ్య, రవికుమార్ మాట్లాడారు.. తమ సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు యాదమ్మ, విజయలక్ష్మి, మణెమ్మ, శివలీల, సరళ, పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

కోస్గి: మధ్యాహ్నభోజన కార్మికులు తమ డిమాండ్లను పరిష్కరించాలని గురువారం చేపట్టిన సమ్మెలో భాగంగా చెవిలో పూలు పెట్టుకుని నిరసన తెలిపారు. ఈ మేరకు.. సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ.. భోజన కార్మికులకు ఉద్యోగభద్రత, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించాలన్నారు. ఇదే క్రమంలో గతంలో ఇచ్చిన హామీలతోపాటు తమ సమస్యలను పరిష్కరించే వరకు సమ్మె కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో యూనియన్ ప్రతినిధులు పద్మమ్మ, సుబేరా బేగం, అంజమ్మతోపాటు తదితరులు పాల్గొన్నారు.

మాగనూర్: మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట కొనసాగిస్తున్న సమ్మెలో భాగంగా గురవారం వారు చెవిలో పూలు పెట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. ఈ మేరకు.. సీఐటీయూ జిల్లా కో కన్వీనర్ పుంజనూర్ ఆంజనేయులు మాట్లాడుతూ.. కార్మికుల మెనూ ఛార్జీలను పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పెంచాలని కోడిగ్లుకు అదనపు బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రత, బీమా సౌకర్యం కల్పించి, యూనిఫామ్ ఇవ్వాలని రూ. 18 వేల కనీస వేతనం అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో ప్రమీల, మండల కార్యదర్శి శంకరమ్మ లక్ష్మి దేవమ్మ, గంగమ్మ, గౌసియా, రాధ, సుగుణమ్మ, వెంకటమ్మ, గజలమ్మ, మారెమ్మ, గంగమ్మ పాల్గొన్నారు.



కోస్గిలో చెవిలో పువ్వుతో నిరసనలో వ్యక్తం చేస్తున్న కార్మికులు

డీడీలు కట్టిన వారందరికీ గొర్రెలు పంపిణీ చేయాలి

కోస్గి: ప్రభుత్వం రాయితీపై గొర్రెలు ఇస్తుందని చెప్పడంతో గొల్లకురుమలు అప్పులుచేసి మరి డీడీలు కట్టారని, ఆరు నెలలు గడుస్తున్నా నేటికి గొర్రెలు ఇవ్వకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని ఆ సంఘం మండల అధ్యక్షుడు హన్మంతు అన్నారు. ఈ మేరకు విలేకరులతో ఆయన మాట్లాడుతూ మంత్రి హరీష్‌రావు పర్యటన సందర్భంగా సభలో గొల్లకురుమల గురించి ఒక్కమాట చెప్పకపోవడం ఎంతవరకు సమంజసమన్నారు. లక్షల రూపాయలు డీడీల రూపంలో ప్రభుత్వం జమ చేసుకుందని, మండలంలో మొత్తం 800మంది డీడీలు కడితే కేవలం 104 మందికి మాత్రమే గొర్రెలు ఇచ్చారన్నారు. డీడీలు కట్టిన వారందరికీ గొర్రెలు ఇప్పించాల్సిన బాధ్యత ఎమ్మెల్యేపై ఉందన్నారు. కార్యక్రమంలో నాయకులు ముశ్రీఫా వెంకటయ్య, చెన్నరం మల్లప్ప, చెన్నయ్య, రామాంజనేయులు, కృష్ణయ్య, చంద్రయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్ ఉద్యోగానికి యువకుల ఎంపిక

నర్వ: మండలంలోని కల్వాల్, నర్వ, రాయికోడ్, ఉందేకోడ్ గ్రామాల నుంచి యువకులు పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైయ్యారు. కల్వాల్‌లో ముగ్గురు వడ్డెనాగరాజు, గణేష్, హర్షవర్ధన్, ఉందేకోడ్ నుంచి రాముతోపాటు నర్వ, రాయికోడ్ గ్రామాల్లో ఇద్దరు యువకులు ఎంపికై య్యారు. వీరిని ఆయా గ్రామాల ప్రజలు అభినందించారు. వారిని శాలువాలతో ఘనంగా సత్కరించారు.

ఊట్కూరు: మండల కేంద్రానికి చెందిన ఎనిమిదిమంది కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైయ్యారు. జి రాజేష్, చందాపురం గోవింద్, వేణు, వడ్ల లక్ష్మణ్, సాయివంశీ, మల్లేష్, శ్రీకాంత్ పోలీస్ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. వీరిని సర్పంచ్ సూర్యప్రకాష్‌రెడ్డి, ఎంపీపీ ఎల్కోటి లక్ష్మినారాయణరెడ్డి అభినందించారు.

మక్తల్: మండల కేంద్రంలోని దండు గ్రామానికి చెందిన ఆనంద్ కానిస్టేబుల్‌గా ఎంపిక కైయ్యాడు గురువారం పట్టంలోని శ్రీసత్యసాయి మందిర్‌లో భక్తులు ఆయనను సన్మానం చేశారు. కార్యక్రమంలో భాస్కర్, రాములు, నర్సింహులు, వెంకటేష్, జయరాములు యువకుడు ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

నేడు బతుకమ్మ చీరల పంపిణీ

ధన్వాడ: మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద శుక్రవారం బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్నట్లు ఎంపీడీఓ విజయలక్ష్మి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి చేతుల మీదుగా చీరలపంపిణీ ఉంటుందన్నారు. మండలంలోని ఆయా గ్రామప్రజలు, నాయకులు పాల్గొనాలని కోరారు.

కృష్ణానీటి వాటా తేల్చాల్సింది కేసీఆరే..

నారాయణపేట రూరల్: కృష్ణా ట్రిబ్యునల్‌కు కొత్త విధి విధానాలు ఖరారు చేస్తూ కేంద్ర కేబినెట్ నిర్ణయం తీసుకోవడం శుభసూచికమని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రఘురామయ్యగౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు సత్యాయాదవ్ అన్నారు. పట్టణంలోని వీరసవార్కార్ చౌరస్తాలో బాణాసంచా కాల్చి సంబరాలు నిర్వహించుకున్నారు. వారు మాట్లాడుతూ.. కృష్ణ జలాల సమస్య పరిష్కారానికి ఇది మంచి అవకాశంగా భావించి రాష్ట్ర ప్రభుత్వం బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. రాష్ట్రానికి రావాల్సిన నీటివాటా కోసం ప్రయత్నం చేయకపోతే బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు క్షమించరని చెప్పారు. రఘువీర్‌యాదవ్, నందునామాజీ, వెంకటయ్య, కృష్ణ, సత్యరఘుపాల్‌రెడ్డి, సత్యనారాయణ పాల్గొన్నారు.

అర్హులకు ‘గృహలక్ష్మి’ ఇవ్వాలి

నర్వ: మండలంలోని ఆయా గ్రామాల్లో అర్హులకు గృహలక్ష్మికి ఎంపిక చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని ఎంపీడీఓ సుదర్శన్‌కు వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం అందించే పథకాలను పార్టీ కార్యకర్తలకు కాకుండా అసలైన నిరుపేదలకు వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. అయ్యన్న, నరేందర్‌రెడ్డి, ఆంజనే యులు, రవికుమార్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నర్సింహులుగౌడ్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

షీటీంపై అవగాహన కలిగి ఉండాలి

నారాయణపేట రూరల్: మహిళలు తమ రక్షణకు షీ టీం ఉంటాయనే విషయంపై అవగాహన కల్గి ఉండాలని పోలీసులు అన్నారు. గురువారం పట్టణంలోని కొత్తబస్టాండ్‌లో ప్రయాణికులు, విద్యార్థులకు అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహిళలు, బాలికలతో ఎవరైన ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్, ప్రేమ పేరుతో వేదింపులకు పాల్పడితే వెంటనే డయల్ 100, మహిళా హెల్ప్‌లైన్ నెంబర్ 8712670398కు కాల్‌చేసి ఫిర్యాదు చేయాలన్నారు. సైబర్ నేరాలను అరికట్టడానికి సెల్‌ఫోన్ వినియోగం తగ్గించాలని, అమ్మాయిలకు గుడ్, బ్యాడ్ టచ్ గురించి తెలిసి ఉండాలన్నారు. కార్యక్రమంలో షీటీం పోలీసులు బాలరాజు, నమీన తదితరులు పాల్గొన్నారు.

అగ్నివీర్ అభ్యర్థికి సన్మానం



శివకుమార్‌ను సన్మానిస్తున్న ప్రిన్సిపాల్

నారాయణపేట రూరల్: పట్టణంలోని మైనార్టీ గురుకులాలో విద్యను అభ్యసించి తాజాగా విడుదలైన అగ్నివీర్ ఎంపిక ప్రక్రియలో చోటు దక్కించుకున్న అభ్యర్థి శివకుమార్‌ను ప్రిన్సిపాల్ ఖాజా మహబూబ్‌ఖాన్ గురువారం శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. దేశ సేవ చేయాలనే సంకల్పం ఉండటం, అందుకు తగ్గట్లు కష్టపడి అవకాశాన్ని దక్కించుకోవడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో సిబ్బంది శివకుమార్, అబ్దుల్ సలీం, పంకజ్, నల్లారెడ్డి, అజిత్, ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.